తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
శుక్రవారం 31-5-2024
పేజీలు :8



## 76 అడుగుల మేరీ మాత విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బిషప్ లు.

2. కళారూపాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న కళాకారులు.

వైభవంగా 76 అడుగుల మేరీమాత స్వరూపం ఆవిష్కరణ.

వేడుకగా ఫాదర్ కొమ్ము ఆంటోనీ గురుత్వ రజితోత్సవ సంబురం.

హాజరైన ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్, పలు జిల్లాల బిషప్ లు, మత గురువులు.

నేత్రపర్వంగా కళారూపాలతో శోభాయాత్ర.

6 లో

# అక్రమ వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నేను మోనార్కును**

**నన్ను ఎవడు ఏం చేయలేడు**

**ఒక్కొక్క తీర్మానమునకు 5వేలు**

**వసూళ్ల పర్వం ం- అండదండలు ఎవరివి.....?**

**సిబ్బందిపై హార్స్ మాటలు ం- చులకన భావం**

**భయం గుప్పెట్లో పారిశుద్ధ కార్మికులు**



**కల్లూరు మే 30(ప్రజా జ్యోతి):** నేను మోనార్క్ ను నేను ఎవడి మాట వినను నన్ను ఎవడు ఏమి చేయలేరు తాను ఆడింది ఆట పాడింది పాట.అదే తంతుగా కట్టడి చేయవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్టణంలో చర్చా%శీ%శనీయ మవుతుంది ఇతని ఆగడాలకు అద్దె లేదు.పెట్టేవాడు మనవాడైతే ఏ మూలన కూర్చున్న దానంతట అదే అక్కడకు వచ్చి చేరుతుందన్న నానుడి ఇతనుకు కచ్చితంగా సరిపోతుంది పారిశుద్ధ కార్మికుల పైనా.. మీ ప్రతాపం ఈ మోనార్కు కు కాపు కాసేవారు లేకపోలేదు....ఇది యిలా ఉండగా కల్లూరు మేజర్ గ్రామపంచాయతీలో రెక్కాడితేగాని డొక్కాడని పేదవారు రోగం వచ్చిన రొప్పు వచ్చిన ఓపిక పట్టి ఈ పనినే నమ్ముకుని కాయ కష్టం చేస్తూ రాత్రనకా,పగలనకా పనిచేస్తూ వచ్చే డబ్బులతో వారు బతుకీడుస్తున్నారు. కొంతమంది పారిశుద్ధ కార్మికులు రోగాల బారిన, ప్రమాదాలు బారినపడి తనువులను చాలించిన సందర్భాలు కూడా ఉన్నాయి.గ్రామ పంచాయతీలో పనిచేసే వారందరూ దళిత,బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారు.వీరి పక్షాన అడిగే వారు ఎవరు ఉంటారని ధీమా లేకపోలేదు.అట్లాంటి వారిపై ములుగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఐదు నెలలుగా జీవితాలు రాక ఇబ్బందులు పడుతున్నారు.ఈ తరుణంలో సుమారు 8 మంది వద్దకు వెళ్లి గ్రామపంచాయతీలో పని చేస్తున్నటువంటి వారి జీతాలు పడుతున్నాయన్న సమాచారం తెలుసుకొని మీకు తీర్మానం రాయాలి దాని కోసం ఐదు వేలు కావాలి పెద్ద సార్లు అడిగారు మీరు డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తీసుకొచ్చాడు.ఇలా కొన్ని రోజులుగా ఒత్తిడి చేస్తున్న సమయంలో ఒక్కసారిగా ఏప్రిల్ నెలలో ఐదు నెలల జీతం పడటంతో మోనార్క్ వెంటనే పసిగట్టి డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెట్టాడు, గత్యంతరంలేక ఎవరికి చెప్పుకోలేక తెలియక ఎదురు మాట్లాడితే ఎక్కడ ఇబ్బంది పెడతారో అధికారులందరూ ఆ మోనార్కు మాటే వింటారు మనం చెప్పేది ఎవరు వినరని భయపడి 5 వేల రూపాయలు ఇచ్చుకున్నారు. దీంతో సుమారు 8 మంది నుండి 5 వేలు చొప్పున 40 వేల రూపాయలు ఇచ్చినట్లు తెలిసింది.ఇది కాస్త ఆ నోట,ఈ నోట పడి బయటకు రావడంతో మోనార్కు ఉలిక్కిపడి తేరుకొని ఇదంతా ఉత్తిత్తి వ్యవహారం అని మేనేజ్ చేయడం ప్రారంభించాడు.డబ్బులు ఇచ్చిన వాళ్ల కడుపు మండి డబ్బులు తీసుకొని ఇంకా మా తీర్మానాలు మా చేతికి ఇవ్వకుండా బుకాయిస్తాడా అంటూ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిలదీసినట్లు సమాచారం తెలిసింది.గ్రామపంచాయతీ కార్యాలయంలో గందరగోళం పెద్ద ఎత్తున జరగడంతో చిలికి చిలికి గాలి వానలా మారిన అక్రమవసూళ్ల వ్యవహారం ఎవరి మెడకు ఇది చుట్టుకుంటుందోనని ప్రస్తుతం తాను చేసే పనుల నుండి తప్పించడం వేరే పనిని అప్పగించినట్లు సమాచారం తెలియ వచ్చింది.పారిశుద్ధ కార్మికులు

మిగతా 5లో

## కలకలం రేపిన మంత్రి పొంగులేటిపై లేఖాస్త్రం

- పొంగులేటి అనుయాయిల గరం గరం
- 7 గురిపేరుతో లేఖ విడుదల ం-తమ సామజిక వర్గాన్ని విస్మరిస్తున్నారని విమర్శలు
- ఫేమ్ ..ఖమ్మం కలెక్టరేట్ నుంచి అని లేఖ పై ఉంది ..
- లేఖపై పేర్లు ఉన్న వారి సంతకాలు లేకపోవడం గమనార్హం
- విదేశ టూర్ లో ఉన్న పొంగులేటి
- నేటి రాత్రికి రాష్ట్రానికి చేరుకొనే అవకాశం ..

మిగతా 5లో

## అక్రమంగా బియ్యం తరలిస్తున్న డీసీఎం వ్యాన్ పల్టీ

**సంఘటన స్థలానికి చేరుకున్న తాసిల్దార్,పోలీస్ సిబ్బంది**

**రీసైక్లింగ్ చేసి కొత్త బ్యాగులు నింపినట్లు అనుమానం వ్యక్తం చేసిన అధికారులు**

**పట్టుబడ్డ బియ్యాన్ని పరిశీలన నిమిత్తం గోడౌన్ కి తరలింపు**

**బోనకల్, మే 30,ప్రజాజ్యోతి: బీ**బియ్యం అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది,ప్రభుత్వం పేదలకు అందిస్తున్న బియ్యాన్ని కొంతమంది దళారులు కేజీ 8 రూపాయల వద్ద నుంచి అతి తక్కువ ధరకు తీసుకొని కేజీ 15 నుంచి 25 రూపాయల వరకు వేరే వ్యక్తులకు అమ్ముతుంటారు.వారు తిరిగి అదే బియ్యాన్ని మిల్లులలో రీసైక్లింగ్ చేసి అనుమానం రాకుండా కొత్త సంచులలో నింపి దూర ప్రాంతాలకు తరలిస్తూ అధిక ధరలకు అమ్మి లక్షల్లో సంపాదన గడిస్తున్నారు.ఈ మాఫియా ముఠాను జిల్లా స్థాయి అధికారులు

# జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించాలి అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్



**మ్మం ప్రతినిధి మే 30 ప్రజా జ్యోతి.:** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో, అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిరాడంబరంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా తమ తమ కార్యాలయాల వద్ద నిర్వహించుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలలో ఉదయం 8 గంటల 15 నిమిషాలకు పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉదయం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు, అనంతరం కలెక్టరేట్ లో పతాకావిష్కరణ ఉంటుందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బందితో సహ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. జిల్లా అధికారులు అందరు సమన్వయం తో ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను స్మరించుకోవడం, వారి తల్లిదండ్రులను సన్మానించడం చేయాలన్నారు. కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలన్నారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలన్నారు. వైద్య శాఖచే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేయాలన్నారు. జిల్లాలో తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించే హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. జూన్ 2 సాయంత్రం లకారం బండ్ వద్ద ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలన్నారు.

# అక్రమంగా బియ్యం తరలిస్తున్న డీసీఎం వ్యాన్ పల్టీ

(మొదటి పేజీ తరువాయి)

సైతం అడ్డు అదుపు చేయలేకుండా పోతుండడం,పీడీఎస్ బియ్యం యదేచ్ఛగా అక్రమార్కులు రవాణా చేస్తున్న ఎక్కడ కనీసం అధికారులూ దాడులు చేసిన దాఖలాలు లేవు.తాజాగా గురువారం సూర్యపేట జిల్లా నుంచి ఖమ్మం జిల్లా లోని మధిర పట్టణంలోని ప్రముఖ షాపులకు,హోటల్స్,రెస్టారెంట్లకు వీడియోస్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి సుమారు 200 కింటాలు లోడ్తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ డ్రైవర్ అతివేగం కారణంతో మధిర క్రాస్ రోడ్ వద్ద భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో అదుపుతప్పి పల్టీ కొట్టడం జరిగింది.డీసీఎంలో రీసైక్లింగ్ చేసి కొత్త 25కేజీల సంచులు నింపిన బియ్యపు సంచులు చల్లాచెదురుగా రోడ్డుపై పడడంతో స్థానికులు,అటుగా వాహనదారులు గుంపులు గుంపులుగా చేరి బియ్యాన్ని పరిశీలించి అవి రీసైక్లింగ్ చేసి షాపుల్లో అమ్మేందుకు వెళుతున్నట్లు గుర్తించడం జరిగింది.వెంటనే స్థానికులు తాసిల్దార్,పోలీస్ అధికారులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గూగులోత్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు.డీసీఎంలో వస్తున్న ఇద్దరు వ్యక్తులు డ్రైవర్,హెల్పర్ ని తాసిల్దార్ వాహనానిని,బియ్యానికి సంబంధించిన పత్రాలను అడగగా



అవేవీ తమ దగ్గర లేవంటూ,డ్రైవర్ లేడు అంటూ పరారీలో ఉన్నాడనీ పొంతన లేని సమాధానాలతో దాటవేశారు.బియ్యాన్ని పరిశీలించిన తహాశీల్దార్ పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసి తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ,పరిశీలన నిమిత్తం బియ్యాన్ని మధిర సివిల్ సప్లై గౌడన్ కు తరలించాలని ఆదేశించారు.అప్పటికే మరో రెండు వాహనాల్లో బియ్యాన్ని ఎక్కించిన టాటా ఏసీలు పరారి అయ్యేందుకు ప్రయత్నించగా తహశీల్దార్ వారిని ఆపి పోలీస్ సిబ్బందితో వాటిని గోడౌన్ కి తరలించడం జరిగింది.ఇంత వరకు బాగానే ఉన్నా గోడౌన్ పంపించిన వందల క్వింటాళ్ల బియ్యం సివిల్ సప్లై అధికారులు పరిశీలించి అక్రమార్కుల పై చర్యలు తీసుకోని వారి ఆట కట్టిస్తారో,లేదా తూతూ మంత్రంగా చూసి వదిలి వేస్తారో వేచి చూడాల్సిందే?

# ఘనంగా సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం



**తిరుమలాయపాలెం, మే 30, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలో సిఐటియు ఆవిర్భవించి 54 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సభ గురువారం నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వశపంగు వీరన్న మాట్లాడుతూ 1970 మే 30వ తారీఖున పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కలకత్తా నగరంలో సిఐటియు ఆవిర్భవించింది నేటికీ 54 సంవత్సరములు పూర్తి చేసుకుంది. సిఐటియు జాతీయ కార్మిక ఉద్యమ నేతలు కామ్రేడ్ బీటీ రణదీవే, కామ్రేడ్ రామ్మూర్తి తొలి అధ్యక్ష కార్యదర్శులు నాటి ముఖ్యమంత్రి అమరజీవి జ్యోతి బస్సు ఉపాధ్యక్షులుగా మొదటిసారి మహాసభలో ఎన్నిక కావడం జరిగింది. ఐక్య పోరాటం నినాదంతో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలను ఐక్యం చేసి ముందు నడిపించిన దానిలో సిఐటియు పాత్ర గణనీయమైనదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలకు ఆ సవాళ్లకు ఎదుర్కొని జాతీయ నాయకుల వారసత్వంతో మరింత ముందుకు వెళ్ళవలసిన కర్తవ్యం సిఐటియు ప్రతి కార్యకర్త పైన ఉందని వారు గుర్తు చేశారు గత పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ పాలనలో దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలు జరిగాయని సరళీకృత ఆర్థిక విధానాల అమలు ప్రారంభంలో ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ ను వ్యతిరేకించడానికి ఇష్టపడని అన్ని కార్మిక సంఘాలు నేడు సిఐటియు ప్రతిపాదనలపై ఏకీభవిస్తున్నాయి విశాల ఐక్యత కార్మిక కర్షక మైత్రిని సాధించటం కోసం సిఐటియు కార్మికులు వ్యవసాయ కార్మికులు, రైతులు మధ్య ఐక్యతను సాధించటానికి తీవ్ర కృషి చేస్తున్నా సమస్య విధానాల మధ్య ఉన్న సంబంధాన్ని కార్మిక వర్గాన్ని అర్థం చేయించి ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయించడంతోపాటు సమాజాన్ని మార్చడంలో సిఐటియు చారిత్రక పాత్రను నిర్వహించేందుకు యావత్ కార్మిక వర్గం అంతా ఏకం కావాలని భవిష్యత్తులో జరగబోయే అన్ని కార్మిక పోరాటాల్లో కార్మికులు ముందుండి పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని ప్రతి కార్మికుడు నడుంబిగించాలని ఈ సందర్భంగా వారు కార్మిక వర్గాన్ని కోరారు



## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మే 30 ప్రజా జ్యోతి :** అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాములు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. పాఠశాలకు మంజూరు నిధులు, చేపట్టిన పనులు, పూర్తయిన పనులు, ఇంకనూ పూర్తి కావాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అడ్వాన్స్ ఎంత అందినది, పనులు పూర్తయిన వాటి విలువ వివరాలు అడిగారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల పునఃప్రారంభం లో వచ్చే పిల్లలకు తమ పాఠశాలలో స్పష్టమైన మార్పు రావాలన్నారు. బడిబాట కార్యక్రమం పై దృష్టి పెట్టాలని, పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ శ్రీనివాస్, ఆర్ అండ్ బి డిఇ చంద్రశేఖర్, పాఠశాల హెచ్ఎం, అధికారులు, తదితరులు ఉన్నారు.

## విత్తన పరీక్షలలో వేగం పెంచి, రైతులకు విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మే 30 ప్రజా జ్యోతి.గ:** విత్తన పరీక్షల్లో వేగం పెంచి, విత్తన విక్రయాలకు త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం లోని భూసార పరీక్షా కేంద్రం సందర్శించి, విత్తన తనిఖీల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు జిల్లాకు చేరగానే, సంబంధిత పరీక్షలు చేపట్టి, శాంపిల్ ఇచ్చిన 4 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలన్నారు. పరీక్షల్లో జాప్యం జరిగితే, విత్తనాలు రైతులకు అందడంలో ఆలస్యం అవుతుందని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్, రఘునాథపాలెం పీఏసిఎస్ సందర్శించి, అక్కడ ఉన్న రైతులతో సంభాషించారు. ఏ పంట సాగు, విత్తనాల సబ్సిడీ, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మిర్చి, పత్తి, వరి సాగుచేస్తున్నట్లు, సమస్యలు లేవని రైతులు కలెక్టర్ తో అన్నారు. కలెక్టర్, రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ చేశారు. అనంతరం రఘునాథపాలెం లోని జై కిసాన్ విత్తన షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. పత్తి విత్తనాల ప్యాకెట్ల గ్రోత్ టెస్ట్, ఇన్వాయిస్, షాపు లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, రైతుల రిజిస్టర్, స్టాక్ బోర్డ్ లను తనిఖీలు చేశారు. స్టాక్ వివరాలు బోర్డుపై ప్రదర్శించాలని, రైతులకు విత్తనాల లభ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. ఒకే రకమైన విత్తనాలు కొనకుండా, అన్ని రకాల విత్తనాలు ఒకే దిగుబడి ఇస్తాయని రైతుల్లో చైతన్యం తేవాలన్నారు. అధికారులు విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. విత్తన రాయితీలపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.



# రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం.

**ఎనుగుల రాకేష్ రెడ్డి కి పట్టభద్రుల మొగ్గు..**

**ప్రజల గుండెల్లో కేసీఆర్ ది చెరగని ముద్ర.**

**ఎస్.కె గౌస్ ఉద్దీన్.**



**కారేపల్లి,మే30, ప్రజా జ్యోతి:** ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు ఖాయమైందని,మెజారిటీయే లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ,మైనార్టీ జిల్లా నాయకులు ఎస్కె గౌ సిద్దీన్ అన్నారు.కారేపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని,పట్టభద్రులు తమ సరైన నిర్ణయంతో రాకేశ్ రెడ్డిని గెలిపించి శాసన మండలిలో తమ గొంతుకను వినిపించనున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై ప్రచారం నిర్వహించిన నాయకులకు,పార్టీ కార్యకర్తలకు,అభిమానులకు ఈ సందర్భంగా గౌస్ ఉద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి.

**సిడిపిఓ ఎన్. దయామని.**



**కారేపల్లి, మే 30, ప్రజా జ్యోతి:** గేటు కారేపల్లి , విశ్వనాధపల్లి భాగ్యనగర్ తండా సెక్టార్ మీటింగ్స్ గురువారం ఆ సెక్టార్ పరిధిలో నిర్వహించారు. ఈ సమావేశానికి కామేపల్లి ప్రాజెక్టు సిడిపిఓ,ఎన్. దయామణి హాజరై వారు మాట్లాడుతూ నెల వారి రిపోర్ట్స్ మీద రివ్యూ చేయడం జరిగింది. తర్వాత అంగన్వాడి టీచర్ అంగన్వాడి హెల్పర్స్ సమయపాలన పాటించాలని సూచించారు. సర్వేలో ఉన్న పిల్లలందరినీ బరువు తీసి ఎన్ హెచ్ టి ఎస్, పోషణ ట్రాకర్ యాప్ లో గ్రోత్ మానిటరింగ్ వంద శాతం అప్లోడ్ చేయాలని, అంగన్వాడి టీచర్స్ అందరూ గృహ సందర్శనచేసి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకొని ప్రీ స్కూలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. విధులలో ఎవరైనా అలసత్వం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## మేడేపల్లి సాయిబాబా మందిరంలో విగ్రహాల చోరీ.

**ముదిగొండ మే 30(ప్రజా జ్యోతి) :** మండలపరిధిలో మేడేపల్లి సాయిబాబా మందిరంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది.గుర్తు తెలియని దుండగులు మందిరం గుడి తాళాలు పగలగొట్టి దుండగులు చొరబడి సీతారామ,లక్ష్మణ, ఆంజనేయ ఉత్సవ విగ్రహాలతోపాటు, సాయిబాబా పాదుకులను ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయం మందిరంలో నైవేద్యం పెట్టడానికి వెళ్ళిన పూజారి చోరీ జరిగిందని గమనించి గ్రామస్తులకు తెలిపారు.



# సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**కార్మిక హక్కులు కాలరాసే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండ కట్టండి.....**

**సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు: చలమాల విఠలావు**

**సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించిన సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు: మిట్టపల్లి నాగమణి**

పెనుబల్లి, మే 30, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని స్థానిక వి.యం బంజర రింగు సెంటర్ నందు గురువారం సిఐటియు పెనుబల్లి మండల కన్వీనర్ తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన సిఐటియు,54వ ఆవిర్భావ దినోత్సవ సభ జరిగింది. ఈ సభలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ 1970లో ఏర్పడిన సిఐటియు, నేటికీ 54 సంవత్సరాలు నిండాయని, నిరంతరం కార్మిక హక్కుల కోసం, కార్మిక చట్టాలను కాపాడటం కోసం, పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతి అంశంపై నిరంతరం పోరాటం సాగిస్తుందని, నేడు కార్పొరేటు శక్తులు వారి ఎస్టాను సారంగా, దోపిడీకి గురి చేస్తున్న పేద కార్మిక వర్గం కోసం, లేబర్లను కాపాడటంలో శ్రామిక జీవన సమైక్యతను కాపాడటంలో, ప్రజా పోరాటాలను ఉధృతం చేసి, కార్మిక హక్కులు కాపాడే దానిలో సిఐటియు ముందంజలో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో అనేక ఉద్యమాల నిర్మాణంలో కూడా భాగస్వామ్యమై మునుమందుకు పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక



సంఘం నాయకులు చిరంజీవి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మిట్టపల్లి నాగమణి, హమాలీ యూనియన్ నాయకులు మిద్దె స్వామి, భుక్య రాములు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుడిమెట్ల బాబు, బుడ్డియ్య, ప్రజానాట్యమండల నాయకులు కంటే సత్యం, ఫ్రూట్ మార్కెట్స్ యూనియన్ నాయకులు మల్లెల నరసింహారావు, రిక్షా యూనియన్ నాయకులు కడియం రాజు, వేముల చెన్నారావు, సిఐటియు నాయకులు చీపి వెంకటేశ్వరావు, ప్రసాద్, చైతన్య తదితరులు పాల్గొని ప్రసంగించడం జరిగింది.

# రైతులకు ఉచిత విత్తనాలు, పురుగుమందులు అందజేయాలి.

**అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం.**

**కారేపల్లి, మే 30, ప్రజా జ్యోతి:** రీఫ్ సీజన్లో అన్ని రకాల పంటల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఉచితంగా ఇవ్వాలి, వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు 50 శాతం సబ్సిడీపై దళిత గిరిజన చిన్న కారు సన్న కారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని తదితర రైతంగా సమస్యపై సింగరేణి మండల తాసిల్దార్ సంపత్ కుమార్ కి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు గుగులోతు తేజ నాయక్. ప్రసంగిస్తూ ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ ప్రారంభమైనప్పటికీ రైతాంగానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు ప్రభుత్వం సప్లై చేయకుండా ప్రైవేటు వ్యాపార వర్గాలపై ఆధారపడడం వల్ల నకిలీ నాసిరకం కల్తీ విత్తనాలు రైతన్నట్టేట ముంచుతున్నాయని ఫలితంగా రైతంగా వేలాది రూపాయలు నష్టపోతున్నారని, దానిని అరికట్టడంలో గత ప్రభుత్వం వర్గాలు వైఫల్యం చెందాయని వెంటనే కల్తీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వ సంస్థల ద్వారా సప్లై చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల నుండి ప్రకృతి వైఫల్యాల వల్ల నష్టపోయిన పంటల నష్టపరిహారం రైతులకు నేటికీ అందలేదని



తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని అలానే ఇన్సూరెన్స్ పథకాన్ని అన్ని పంటలకు వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇచ్చి రైతులకు మోసం చేసిందని తక్షణమే స్వామినాథం కమిషన్ సిఫారలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు కనీసం మద్దతు ధర ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు కేలోతు. లక్ష్మణ్, ధరావత లక్ష్మణ్ ,వడ్డే వెంకటేశ్వర్లు, పులకానిసత్తిరెడ్డి, ధరావత్ సక్రు నాయక్. బాలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఉమా శంకర్.

**కారేపల్లి,మే30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని తొడితలగూడెం గ్రామ శివారులో వేంచేసిన శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో శ్రీలక్ష్మీనృసింహస్వామి కల్యాణ వేడుక గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకలో భక్తులు నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని,స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తొడితలగూడెం ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమాశంకర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ.. 132 ఏళ్ల అతిప్రాచీన మహిమాన్వితమైన దేవాలయంలో ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా స్వామివారి కళ్యాణ వేడుకలు జరగడం అభినందనీయమని అన్నారు. భక్తులు ఈ వేడుకలో అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ధన్యులయ్యారని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలు ఈ ప్రాచీన దేవాలయాలని,వాటిని భావితరాలకు అందజేయడంలో ప్రతి వ్యక్తి ప్రధాన భూమిక పోషించాలనిపేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు,కొత్తూరి శ్రీనివాసరావు,తేళ్ళ శ్రీనివాసరావు,చిన్ని ప్రవీణ్,జంగ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇన్వాయిసులు బిల్లు లు లేకుండా విత్తనాలు క్రయవిక్రయాలు జరిగితే కఠిన చర్యలు... ఏ డి ఏ నరసింహారావు..

**సత్తుపల్లి మే 30(ప్రజా జ్యోతి) ఆర్. సి:** వ్యవసాయ సీజన్ దగ్గర పడటంతో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పురుగు మందులు విత్తన షాపుల డీలర్లతో గురువారం మండల పరిధిలోని కొత్తూరు రైతు వేదిక లో ఏ డి ఏ నరసింహారావు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్వాయిస్,బిల్లులు లేకుండా క్రయ విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లకు హెచ్చరించారు. రైతులకు వ్యవసాయ విత్తనాలు పురుగుమందులు అమ్మకాలు జరిగితే ఎప్పటికప్పుడు రిజిస్టర్ మైంటైన్ చేసి వ్యవసాయ శాఖ కార్యాలయం కు పంపించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాలు అమ్మవద్దని ఆదేశించారు. అనంతరం పట్టణ సీఐ టీ కిరణ్ మాట్లాడుతూ బి జి 3, గ్లైపోసెట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రయ



విక్రయాల పై నిషేధం విధించిందని ఎట్టి పరిస్థితుల్లో వాటి అమ్మకాలు జరగవద్దని జరిపితే డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. రైతు లు అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు ఏ ఈ ఓ నరేష్ డీలర్లు పాల్గొన్నారు.




**చింతకాని. మే 30 ప్రజా జ్యోతి** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తాం దోషులపై పీడీయట్ కేసు నమోదు చేస్తాం డీలర్లకు అవగాహన సమావేశంలో ఏడిఏ కొంగర చింతకాని రైతులకు వానాకాలం సీజనకు కావలసిన పత్తి విత్తనాలు విషయంలో నకిలీ విత్తనాలు ఎవరైనా ఫర్టిలైజర్ షాప్ డీలర్లు అమ్మిన అలాంటి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని మధిర సహాయ వ్యవసాయ సంచాలకు కొంగర వెంకటేశ్వర్లు తెలిపారు గురువారం చింతకాని రైతు వేదికలో మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్లు అధ్యక్షతన డీలర్లకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఫర్టిలైజర్ షాప్ డీలర్లు విత్తనాలు అమ్మే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా అమ్మిన లైసెన్స్ రద్దు చేయడంతో పాటు తగిన శిక్ష కూడా అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు మండలంలో పోలీస్ శాఖ, టాస్కోర్స్, విజిలెన్స్, టీమ్లు కూడా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు లైసెన్స్ కలిగిన ప్రతి డీలరు పత్తి విత్తనాలు రైతులకు సేవాదృక్పథంతో క్రయవిక్రయాలు జరపాలన్నారు సీజన్లో ఎరువులు పురుగుమందులు విత్తనాలు పై ఎవరూ కూడా ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మ కూడదని చెప్పారు అంతేకాకుండా మండలంలో ఉన్న రైతులు ఎక్కువ మంది నత్రజని వాడడం వల్ల భూసారం తగ్గిపోతుందని భూమికి పచ్చ రొట్ట ద్వారా బలాన్ని ఇచ్చేటువంటి జిలుగులు నాగులవంచ సొసైటీలో అందుబాటులో ఉన్నాయని కావలసినవారు ఏఈఓ నీ సంప్రదించి ఆన్లైన్లో కూపన్లు తీసుకొని తగినన్ని తీసుకోవచ్చని తెలిపారు ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పల్లెల నాగయ్య చింతకాని ఎస్.కె నాగులమీరా ఏఈఓ లు రజిత హరికృష్ణ తేజ రైతులు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం.

**కారేపల్లి, మే30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని తొడిదలగూడెం గ్రామంలో కొలువై ఉన్న లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం గురువారం ఘనంగా జరిగింది. గ్రామంలో 132 సంవత్సరాల అతి ప్రాచీన అత్యంత మహిమ కలిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా దేవేరులకు కళ్యాణ బ్రహ్మోత్సవం నిర్వహిస్తూ ఉంటారు. ఈ సంవత్సరం కళ్యాణ మహోత్సవం గురువారం ఉదయం 11 గంటలకు వైభవోపేతంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా ఆలయంలో సుప్రభాతం, విఘ్నేశ్వర పూజ, పంచామృతాభిషేకాలు, కళ్యాణమంగళ స్నానము, కళ్యాణ తిలకోద్దరణ, ధ్వజారోహణ, తదుపరి నక్షత్ర ఆరాధన, సుప్రభాత సేవ, జ్యోతి ప్రజ్వలనం, స్వామివారి కల్యాణ స్థానం, లక్ష్మీ అమ్మవారి గ్రామోత్సవం, బ్రాహ్మణోత్తములచే లక్ష్మీనరసి ంహస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాగాఈ కార్యక్రమాల్లో ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యలు ఆలయాన్ని సందర్శించి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అంబటి కృష్ణయ్య దంపతులు, లక్ష్మీ ప్రతాప్ దంపతులు, నిర్వాహకులు బన్సీలాల్ దంపతులు, శేఖర్ రెడ్డి దంపతులు, ఎంపీటీసీ పెద్దబోయిన ఉమా శంకర్, మాజీ సర్పంచ్ బానోత్ కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రాంబాబు, తాతా కోటేశ్వరరావు, సర్వేశ్వరరావు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలం చెల్లిన కేకులతో ప్రజా"అనారోగ్యం." కొరవడిన అధికారుల పర్యవేక్షణ.

**ముదిగొండ మే 30(ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన ముదిగొండలో కిరాణా షాపులు,వివిధ రకాల షాపులు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.అడిగేవారు లేరని షాపుల యజమానులు నిత్యవసర వస్తువులు స్టాక్ ఉన్నవి,ఎమ్మార్పీ రేట్ల కంటే అధికంగా విక్రయించి దండుకుంటున్నారు. షాపులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారస్తులు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టరీతిగా వ్యాపారం చేస్తూ ప్రజలను బె%శీ%బేలు లేత్తిస్తున్నారు.ప్రధానంగా ముదిగొండ ప్రధాన సెంటర్లో బేకరీలు నిర్వహిస్తున్న వ్యాపారులు కాలం చెల్లిన కేకులు,స్వీట్లు,నాణ్యతలేని తిని బండారాలు తయారుచేసి,విక్రయిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని అనారోగ్యాన్ని పాలు చేస్తున్నారని విమర్శలు వినపడుతున్నాయి .ఇటీవల కాలంలో ముదిగొండకు చెందిన ఇద్దరు యువకులు వారి బర్త్డేకు,ఓ బేకరీలో కేకు కొని పుట్టినరోజు జరుపుకొని కేకు తిన్నారు.దీంతో ఫుడ్ పాయిజన్ అయ్యి,ఆ యువకులు అస్వస్థతకు గురై అనారోగ్యం పాలై ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందారు.కాగా ఫుడ్ పాయిజన్ కేకులను తిరిగి బేకరీ వ్యాపారస్తుడుకు అప్పజెప్పి శివాట్లు పెట్టినట్లు తెలిసింది.ముదిగొండ మండల కేంద్రంలో తినిబండారాలు నాణ్యత లేనివి,కల్తీ ఉన్న వాటిని బెల్ట్ షాపులకు విక్రయిస్తూ ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తున్నారు.బేకరీలలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా స్వీట్లు, కేకులు తయారుచేసి విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని దుకాణాలు,బేకరీలలో తనిఖీ నిర్వహించి నాణ్యమైన తినుబండారాలు ప్రజలకు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## యడవల్లిలో ప్రభుత్వ భూమి ఆకమణ.

**ముదిగొండ మే 30(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ భూమి అక్రమణకు గురైందని,సిపిఐ(ఎం),కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల జెండాలను గ్రామస్తులు భూమిలో పాతిన ఘటన మండల పరిధిలో యడవల్లి గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.యడవల్లి రెవిన్యూ సర్వేనెంబర్ 72లో 3 ఎకరాలు,78 సర్వే నెంబర్లు 96 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నదని, గ్రామానికి చెందిన కొందరు అక్రమదారులు దర్జాగా కబ్జా చేసి అక్రమించుకొని, కనుమరుగు చేశారని గ్రామస్తులు ఆరోపించారు. ఉన్న కొద్ది భూమిని కూడా అక్రమణదారులు అమ్మకాలు,కొనుగోలు చేసి ఆక్రమించుకున్నారంటూ గ్రామస్తులు తెలిపారు.అక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని వెలికి తీసి కాపాడాలని యడవల్లి గ్రామస్తులు ఆభూమిలో మూడు రాజకీయ పార్టీలు సిపిఐ(ఎం),కాంగ్రెస్,టిఆర్ఎస్ జెండాలను పాతి కలకలం రేపారు. తాసిల్దార్ కు ఫిర్యాదు.. మండలంలోని యడవల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 72,78లో ప్రభుత్వ భూమి అక్రమణనకు గురైందని గ్రామస్తులు ఆరోపిస్తూ రాజకీయ పార్టీల జెండాలను భూమిలో పాతిన విషయంలో ఇన్చార్జి తాసిల్దార్ కరుణాకర్ రెడ్డిని భూమి బాధిత రైతులు కలిశారు.భూమిని పరిశీలించి,సర్వే చేసి నిర్ధారిస్తామని ఇంచార్జ్ తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి తెలిపారు.



## ముదిగొండలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం.



**ముదిగొండ మే 30(ప్రజా జ్యోతి):** సెంటర్ ఆఫ్ ఇండియా ట్రేడ్ యూనియన్ (సిఐటియు) 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జెండాను ఎగరవేశారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్ మాట్లాడుతూ 1970లో సిఐటియు ఆవిర్భవించిందని,ఆనాటి నుండి కార్మికుల హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు పోరాటాల నిర్వహించి,విజయాలు సాధించి కార్మికులకు కరదీపికగా నిలిచిందన్నారు. 54 సంవత్సరాల కాలంలో అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరంతరం ఉద్యమిస్తూ కొన్ని సమస్యల పరిష్కారానికి చేసే కృషి చేసిందన్నారు.కార్మికుల శాశ్వత సమస్యల పరిష్కారానికి ఉద్యమ వేదికగా పనిచేస్తుందన్నారు.దేశ,రాష్ట్రంలో ఉన్న కార్మిక కార్మికులను ఐక్యం చేయడంలో సిఐటియు చురుకైన పాత్ర పోషించిందన్నారు.జూన్ 4న వెలువడే దేశ ఫలితాలకు అనుగుణంగా కార్మికులను పోరాటాలకు సన్నిద్ధం కావాలని టీఎస్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో గ్రానైట్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తేరాల నాగేశ్వరరావు,కార్యదర్శి బంక ఉపేందర్, నాయకులు లింగయ్య,వెంకన్న,రాజు పాల్గొన్నారు.

## రాష్ట్ర చిహ్నం మార్చడం కాంగ్రెస్ ప్రభుత్వ మూర?త్వం

**బి ఆర్ ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి.**

**తిరుమలాయపాలెం, మే 30, ప్రజా జ్యోతి :** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతికైన కాకతీయ కళా తోరణం, తెలంగాణ హైదరబాద్ మహానగరానికి గుర్తింపునిచ్చిన చార్మినార్ గుర్తులను రాష్ట్రం చిహ్నం నుండి తొలగించడం రేవంత్ సర్కార్ కు తెలంగాణ పట్ల వ్యతిరేకత అలాగే ఆయనకు తెలంగాణ పట్ల వున్న అవగాహన రాహిత్యం ఈ చర్యతో మరోసారి బయటపడింది, ఆయన పరిపాలన తుగ్లక్ ను గుర్తుచేస్తున్నయని ఈ చర్యను ప్రజాస్వామ్యవాధులంధారు ఖండిచాలని ఆయన పాలన వల్ల రాష్ట్రం తిరోగమన దిశగా వెళ్తుందని బి ఆర్ ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి అన్నారు.

## అక్రమ వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

వారి కష్టం ఎంతో మనకు తెలుసు భయంకరమైన దుర్వాసన,దుర్గంధం వెదజల్లుతున్న వాంతులు వచ్చే పరిస్థితులన్న వాటిని భరిస్తూ రోగాల బారిన పడుతున్న కుటుంబ భారముతో బతుకిడుస్తూన్న వారి కష్టములోనే కొంత సొమ్ము కాజేయడం ఎంత దుర్మార్గమైన పని ఆలోచించాలి.నెలంతా కష్టపడితే వచ్చే పదివేలలో 15 రోజుల పనికి సంబంధించిన కూలి దోచుకోవడం క్షమించరాని నేరం.ఇంత జరుగుతున్న ఎందుకు నిర్లక్ష్యపు నీడలో అధికారులు ఉన్నారు వారి ప్రమేయం ఏమైనా ఉన్నదా అన్న అనుమానాలు కూడా లేకపోలేదు ఈలాంటి అక్రమాలకు,ఆగడాలకు పాల్పడిన వ్యక్తిపై తగు విచారణ జరిపి ఈ చీడపురుగుని శాశ్వతంగా తొలగించాలని మొనార్కు ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే భయం గుప్పెట్లోనే పరిశుద్ధ కార్మికులు ఉండే ప్రమాదం పొంచిందని పారిశుద్ధ కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

**తీర్మానాలు ఎక్కడ**

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు తీర్మానాలు ఎవరు రాయమన్నారు,ఎవరు వ్రాశారు,ఇవ్వకుండా ఎందుకు దాచి పెట్టారు,రికార్డులలో రాశారా,అన్న విషయాలు మనకు తెలియాల్సి ఉంది. ఎప్పుడో రాసిన తీర్మానాలు ఇప్పటివరకు రికార్డులలో నమోదు చేసి వారికి ఎందుకు ఇవ్వలేదు తెలియాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.ఇది ఇలా ఉంటే కొస మెరుపు ఏమిటంటే తీర్మాన కాపీలు ఓ బిల్ కలెక్టర్ దగ్గర ఉన్నట్లు సమాచారం తెలియ వచ్చింది.

**అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

గ్రామపంచాయతీలో తీర్మానంల కోసం పారిశుధ్య కార్మికులపై ఒత్తిడి తెచ్చి ఇబ్బందులకు గురిచేసి డబ్బులు వసూలు చేసిన మోనార్కుపై జిల్లా పంచాయతీ అధికారి దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**కార్యదర్శి వివరణ**

ఇట్టి విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా నా దృష్టికి రాలేదని ఒకవేళ ఎవరైనా నా దృష్టికి తీసుకువస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చివరిగా ఒక మాట మోనార్కు బాగోతం చానతాడ%శీ%త రెండవ కథనం మీకోసం రేపటి సంచికలో మీ ముందుకు

## జిల్లాలో ఎలాంటి విత్తన కొరత లేదు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మే 30 ప్రజా జ్యోతి:** జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లాలో విత్తనాలు, వానాకాలం పంట సాగుపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం దగ్గర్లో ఉన్నట్లు, రుతుపవనాలు త్వరలో ప్రవేశించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల రోజులు రైతులకు ఎంతో కీలకమని, రైతులు సాగు పనుల్లో నిమగ్నమవుతారని అన్నారు. విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ లతో వారం క్రిందట సమావేశం నిర్వహించి, విత్తన అమ్మకాలు, రైతులకు సహకారం పై దిశానిర్దేశం చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో పోలీస్, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి, ప్రతి విత్తన షాపును తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అధీకృత విత్తన డీలర్లు రైతులకు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తామని తెలిపినట్లు ఆయన అన్నారు. పత్తి 201834 ఎకరాల్లో సాగు అంచనా ఉన్నట్లు, ఇందుకై ఎకరాకు 2 ప్యాకెట్ల విత్తనాలు అవసరం కాగా, మొత్తంగా 4 లక్షల ప్యాకెట్లు అవసరం వున్నదని, 5 లక్షల 60 వేల ప్యాకెట్లను ప్రణాళిక చేసినట్లు, ఇప్పటికే జిల్లాకు 4 లక్షల 50 వేల ప్యాకెట్లు అందినట్లు, ఇంకనూ విత్తనాలు రవాణాలో జిల్లాకు వచ్చుటకు ఉన్నట్లు ఆయన అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. పచ్చి రొట్టె విత్తనాలు జిల్లాకు 21 వేల 200 క్వింటాళ్ల కేటాయింపు జరగగా, 14 వేల క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయని, ఇప్పటికి 11 వేల క్వింటాళ్ల విత్తనాలు అమ్ముడవగా, ఇంకనూ 3 వేల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో వున్నాయన్నారు. ఇంకనూ 7 వేల క్వింటాళ్లు త్వరలో వస్తాయన్నారు. విత్తనాలను ప్రభుత్వం 60 శాతం సబ్సిడీపై రైతులకు అందిస్తున్నదని ఆయన తెలిపారు. రైతులు పాస్ బుక్ తో వస్తే, రెండున్నర ఎకరాలకు ఒక బ్యాగ్ రైతులకు సబ్సిడీపై అందిస్తామన్నారు. షాపులలో సేల్స్ మెన్ పెంచుతామని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విత్తన విక్రయ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



## కలకలం రేపిన మంత్రి పొంగులేటిపై లేఖాస్త్రం



**ఖమ్మం ప్రతినిధి మే 30 ప్రజా జ్యోతి.:** ఖమ్మం జిల్లాకు చెందిన పాలేరు శాసనసభ్యుడు ,రాష్ట్ర రెవెన్యూ , గృహనిర్మాణ , సమాచార ప్రసార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై నేడు కమ్మవారిపేరుతో వచ్చిన లేఖ కలకలం సృష్టిస్తుంది %ఆయన తమ సామజిక వర్గాన్ని విస్మరిస్తున్నారని ,అసలు కమ్మవాళ్లని దగ్గరకు రానివ్వడంలేదని మంత్రిపై వారు డైరెక్ట్ ఎటాక్ చేయడం గమనార్హం ఆయన చేసే పనులు చేరదిశే వ్యవహారంలో తమ సామాజికవర్గానికి అన్యాయం చేస్తున్నారని దుమ్మెత్తి పోశారు తుమ్మల నాగేశ్వరావు చలవతో కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన పొంగులేటి కోట్లది రూపాయలు , భూములు , ఆస్తులు సంపాదించారని ,కాగా తుమ్మల మాత్రం నిజాయతీగా వ్యవహరించారని అందువల్ల ఆయన ఏమి సంపాదించుకోలేక పోయారని ఆ లేఖలో పేర్కొన్నారు ..తుమ్మల తలచుకుంటే తన 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో 3 లక్షల కోట్లు సంపాదించి ,రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేవారని అన్నారు %%ఎన్టీఆర్ 7 సంవత్సరాలు , చంద్రబాబు 14 సంవత్సరాలు పదవి కాలంలో ప్రజలకు ఎంతో సేవచేశారని కొనియాడారు %%కానీ పొంగులేటి పెత్తనంతో రెండు రాష్ట్రాల్లోని కమ్మ సామజిక వర్గాన్ని అణగదొక్కుతున్నారని ఆగ్రహం ప్రకటించారు %%అందువల్ల కమ్మవాళ్ల సత్తా నిరూపించుకోవాలని అందుకు నిలబడి కలబడాలని ఏపీలో జగన్ రెడ్డిని , కేంద్రంలో బీజేపీని రాకుండా చేయాలనీ పేర్కొన్నారు .. తన వెంట తిరుగుతున్న తమ వర్గానికి చెందిన మువ్వా విజయబాబుకు పెద్ద పదవి ఇప్పించే బదులు కేవలం కార్పొరేషన్ చైర్మన్ అనే చిన్నపదవి ఇవ్వడంపై ఆలేఖలో వారు విస్మయం వ్యక్తం చేశారు %% ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగే ప్రతి చిన్న పెద్ద కార్యక్రమాలకు హాజరవుతూ వారికీ నూతన వస్త్రాలు , డబ్బులు అందజేస్తుంటారని కానీ దాని వెనక ఆయన నిజస్వరూపాన్ని గమనించాలని లేఖలో ప్రస్తావించారు %%నామ నాగేశ్వరరావు 60 ఏళ్లలో సంపాదించలేనిది 10 ఏళ్లలో 10 వేల కోట్లు అక్రమంగా సందించాడని ,పనులు చేయకుండానే బిల్లులు చేయించుకోవడంలో ఆయన నేర్పరి అని ఆరోపణలు గుప్పించారు %%ఆయన పక్క జగన్ రెడ్డి ఏజెంట్ %%తనకు తానే శీనన్న అని పిలిపించుకుంటాడు %%కానీ తన పక్కన తిరిగే విజయబాబును విజయన్న అని ఎవరైనా పిలిస్తే సహించరాని పేర్కొన్నారు..తమకే ఈవిధంగా ఉంటె మిగతా కులాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు %కొత్తగా నిర్మించే త్రిబుల్ ఆర్ పక్కన 1000 ఎకరాల కాజేయాలని చూస్తున్నారని, అందులో బీఆర్ యస్ , బీజేపీ వాళ్ళని కూడా భాగస్వాములను చేయాలనీ ప్లాన్ వేశారని ఆరోపించారు .. మంత్రిగా ఐదేళ్లలో 2 లక్షల కోట్లు టార్గెట్గా పెట్టుకున్నారని వారు లేఖలో అన్నారు ౦%ఆయన చేస్తున్న పనులు, పిలుస్తున్న పిలుపులు చూసి నిజమే అనుకున్నాం ఆప్యాతపై సంతోషించాం కానీ మంత్రి అయన తర్వాత ఆయనకు తమ్ముడు , వియ్యంకుడు తప్ప ఎవరు కనిపించడంలేదని వారు లేఖలో వాపోయారు

# 20 రోజులుగా నీళ్లివ్వకుంటే ఎలా ?

జూలూరుపాడు, మే 30: తాగునీటి కోసం తండ్లాటలు మళ్లీ మొదలయ్యాయి. దీంతో ప్రజలందరూ ఆందోళన బాటపడుతున్నారు. తాజాగా భద్రాద్రి జిల్లాలోనూ ఇదే నిరసన వ్యక్తమైంది. '20 రోజులుగా తాగునీళ్లు ఇవ్వకుంటే ఎలా?' అంటూ గ్రామస్తులు రోడ్డెక్కారు. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం వినోభానగర్‌లో 20 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది.

దీంతో గ్రామస్తులందరూ పంచాయతీ అధికారులను కలిశారు. తాగునీరు అందకపోవడంతో తాము పడుతున్న ఇబ్బందులను చెప్పుకున్నారు. రోజులు గడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు. నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు లేవు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు గురువారం ఖాళీ బిందెలతో ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా సరఫరా కావడం లేదని, పంచాయతీ అధికారులకు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని విమర్శించారు. గ్రామంలోని విద్యుత్ మోటర్లు సైతం తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని అన్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారని, పల్లెల్లోని సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కాగా, ప్రధాన రహదారిపై రాస్తారోకో చేయడంతో రోడ్డుకి ఇరువైపులా వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి.

# 76 అడుగుల మేరీ మాత విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బిషప్ లు





**కూసుమంచి మే30 ప్రజా జ్యోతి:** పాలేరు మేరీ మాత పుణ్యక్షేత్రంలో గురువారం సాయంత్రం ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76 అడుగుల అద్భుతాల దేవ మాత మేరీ మాత స్వరూపం ఆవిష్కరణ మహోత్సవం వైభవంగా జరిగింది. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము అంటోని మత గురువుగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిల్వర్ జూబ్లీ ఉత్సవం వేడుకగా నిర్వహించారు. తొలుత పాలేరు చెక్పోస్ట్ నుంచి మేరీ మాత పుణ్యక్షేత్రం వరకు కళాకారులతో శోభాయాత్ర నేత్రపర్వంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన డప్పు, కోలాటం, కొమ్ము నృత్యాల కళాబృందాలు పలు వాయిద్య పరికరాలతో ప్రత్యేక వేషధారణలో నిర్వహించిన ఈ శోభాయాత్ర అందరిని ఆకట్టుకుంది.

ఈ శోభాయాత్ర లో పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము అంటోనీ,ఖమ్మం పీఠాధిపతి డాక్టర్ సగిలి ప్రకాష్, నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైపన్ పాల్, వరంగల్ ప్రొవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ బిజీ జోసఫ్ లను అలంకరించిన ప్రత్యేక వాహనంలో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం పుణ్యక్షేత్రం ప్రత్యేక ముఖద్వారాన్ని , ఏసుప్రభు విగ్రహాలను అతిథులు ఆవిష్కరించి ఆ తర్వాత గుహాలయం లో ఉన్న చిన్న మరియమాత విగ్రహాన్ని సెయింట్ ఆంథోనీ విగ్రహాన్ని బిషప్ లు ఆవిష్కరించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం 76 అడుగుల అద్భుతాల మేరీ మాత స్వరూపాన్ని ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైపన్ పాల్ వరంగల్ ప్రవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ బిజీ జోసెఫ్ , ఫాదర్ కొమ్ము అంథోని భక్తుల కరతాల ధ్వనులతో జయహో మేరీ మాత, జయహో మెస్సయ్య నినాదాలు మధ్య కన్నుల పండువగా ఆవిష్కరణ వేడుక నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వేదికపై పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంథోని 25 వసంతాల గురుత్వా సిల్వర్ జూబ్లీ ఉత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. విద్యార్థుల స్వాగత నృత్యంతో ప్రారంభమైన ఈ వేడుకల్లో ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైపన్ పాల్, వరంగల్ ప్రొవెన్షియల్ సుపీరియల్ సిస్టర్ బిజీ జోసెఫ్, ఫాదర్ కొమ్ము అంటోనీ లు దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ఏసుప్రభు మార్గం సకల జనులకూ మార్గదర్శకం అన్నారు. శాంతి, సమాధానం , ప్రేమ ,దయ, కరుణ లను అందరికీ పంచి విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని క్రీస్తు ప్రభువు అనుసరించారని తెలియజేశారు. ఏసుప్రభుకు జన్మనిచ్చిన మరియమాత దేవ మాతగా అందరికీ కరుణాకటాక్షాలను అందిస్తున్నారన్నారు. పాలేరు పుణ్యక్షేత్రంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76 అడుగుల మేరీమాత స్వరూపం నిర్మించడం వలన ఈ పుణ్యక్షేత్రం దేశ ,విదేశాలలో ప్రసిద్ధి పొందుతుందని వివరించారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంటోనీ మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా మత గురువుగా వివిధ ప్రాంతాలలో పనిచేసిన భాగ్యం లభించిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలతో పాటు వివిధ గ్రామాలలో ప్రజల కష్ట సుఖాలలో భాగస్వామ్యం అయి ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో పాల్గొనే గౌరవం దక్కిందన్నారు. మరియమాత తనకు అందించిన వాక్కు ప్రకారం పాలేరు పుణ్యక్షేత్రంలో 76 అడుగుల అద్భుతాల మేరీ మాత స్వరూపం నిర్మించే అరుదైన అదృష్టం తనకు లభించిందని పేర్కొన్నారు. మేరీ మాత స్వరూపం నిర్మాణం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు భక్తులకు ఏడు అద్భుతాలు జరగడం పాలేరు పుణ్యక్షేత్రం మహిమను తెలియజేస్తుందన్నారు. పాలేరు మేరీ మాత పుణ్యక్షేత్రం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రఖ్యాతి పొందుతుందని ఫాదర్ కొమ్ము ఆంటోనీ వివరించారు. అనంతరం ఫాదర్ కొమ్ము అంథోని ని బిషప్ లు, మత గురువులు గజమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఫాదర్ డానియల్, కొమ్ము ప్రసాద్ అందించిన ఆధ్యాత్మిక సంగీత విభావరి అందరినీ ఉర్రూతలూగించింది. ఈ వేడుకల్లో ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొమ్ము ప్రసాద్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వందమంది మత గురువులు, మతకన్యలు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి తిరుమలాయపాలెం మండల పర్యటనను జయప్రదం చేయండి.

**రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి**



**తిరుమలాయపాలెం, మే 30, ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం లో శుక్రవారం జరిగే పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా తిరుమలాయపాలెం మండలంలోని ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు గ్రామాలలో పర్యటించనున్నారు కావున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు మహిళా కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క పర్యటనను విజయవంతం చేయగలరని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి కాంగ్రెస్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# అవి మన అస్థిత్వాలు

తెలంగాణ అధికారిక రాజముద్రలో కాకతీయుల కళాతోరణం, చార్మినార్ చిహ్నాలను తొలగించేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఉమ్మడి జిల్లా ప్రజలు, ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాచరిక ఆనవాళ్ల పేరిట వాటిని తులనాడడమంటే చరిత్రను ఛిద్రం చేయడమేనని స్పష్టం చేస్తున్నారు. అవి రాచరికపు ఆనవాళ్లు కావని.. తెలంగాణ సంస్కృతికి, చరిత్రకు, పౌరుషానికి ప్రతిబింబాలని తేల్చిచెబుతున్నారు. అవి మన అస్థిత్వాలని, భావోద్వేగంతో కూడిన ఆత్మగౌరవానికి ప్రతీకలని పేర్కొంటున్నారు. రాజకీయ కుట్రలను రాచరికపు ఆనవాళ్లకు జోడించడం ప్రస్తుత పాలకుల సంకుచితత్వానికి నిదర్శనమని చెబుతున్నారు. లాంటి కుట్రలు ముమ్మాటికీ తగవని స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ చారిత్ర వైభవానికి విఘాతం కలిగించేలా ఎలాంటి మార్పులు చేసినా ఊరుకోబోమంటూ స్పష్టం చేస్తున్నారు. అలాగే, రాష్ట్ర గేయం 'జయజయహే తెలంగాణ'లోనూ వాటి చరణాలను తొలగించే ప్రయత్నాన్ని తూర్పారబడుతున్నారు. కాకతీయుల ఆనవాళ్లను రాచరికపు కోణంలో చూస్తున్న ఈ ప్రభుత్వం.. వారి జనరంజక పాలనను, వారి గుర్తులుగా ఉన్న చెరువులను మర్చిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఉద్యమాలే ఊపిరిగా ఉండే తెలంగాణ సమాజం ఇలాంటి కుట్రలపైనా పోరాడుతుందని స్పష్టం చేస్తున్నారు.